## సిగిరియా.. సరిలేదయా..

ఇతిహాస గాథలు, పౌరాణిక కథలు, చారిత్రక ఘట్టాలు ఎన్నో దాచుకున్న శ్రీలంకలో ప్రకృతి వింతలు మరెన్నో ఉన్నాయి. అందులో ఒకటి సిగిరియా కొండ. దంబుల్లా నగరం సమీపంలో... దట్టమైన అడవి మధ్యలో ఉంటుందీ గిరి. 700 అడుగుల ఎత్తుండే ఈ ఏకశిల సింహాకృతిలో ఠీవిగా కనువిందు చేస్తుంది. ఈ కొండే ఓ అద్భుతం అనుకుంటే... దానిపై కోట ఉండటం మరో విశేషం. క్రీస్తుశకం 5వ శతాబ్దిలో ఈ ప్రాంతాన్ని పాలించిన కశ్యప రాజు... సిగిరియా కొండపై అందమైన రాజప్రాసాదం కట్టించాడు. నేటికీ వాటి శిథిలాలు పర్యాటకులకు ఆనందాన్ని పంచుతాయి. శ్రీలంక నాగరికతకు ఆనవాలుగా ఉన్న సిగిరియా యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది.

